**పల్లవి :**

కొమ్మలాల యిదె మంచి కొలువు వేళ
చిమ్ముచు విన్నపాలెల్ల చేయరే యిపుడు

**చరణాలు :**

భామ తొడపై నిడుక ప్రహ్లాదవరదుడు
ఆముకొని సరసములాడుచున్నాడు
దోమటి వలపులను తొప్ప తోగి చెమటల
ఆమని వేడుక నోలలాడుచున్నాడు

చెలి విడెమియ్యగాను శ్రీనారసింహుడు
నలువంక పకపక నవ్వుచున్నాడు
పులకల జొంపముల పువ్వుదండలతోడ
చెలరేగి మచ్చికలు సేయుచున్నాడు

పొంది లకిమమ్మతోడ బొమ్మిరెడ్డిచెర్ల హరి
యిందరి శ్రీవేంకటేశుడేలుచున్నాడు
సందడి రతుల చొక్కి జవ్వనమదము మించి
మందె మేళాము సేసుక మన్నింపుచున్నాడు

*(VII-449)*